# తీర్థాల జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన చర్యలు

- అడిషనల్ డీసీపీ



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** మహాశివ రాత్రి సందర్భంగా తీర్థాల జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా అధికారుల సమన్వయంతో పటి ష్టమైన చర్యలు చేపట్టిందని అడిషనల్ డీసీపీ (లా&ఆర్డర్) ప్రసాద్ రావు అన్నారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గురువారం ఖమ్మం రూరల్ మండలంలోని

మిగతా 2 లో...



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 6 | ఫిబ్రవరి | 2026 ◆ పేజీలు : 5





# ఏహోదా ఉన్నదని
# మీకు ఓటు వేస్తే అభివృద్ధి చేస్తారు

- సత్తుపల్లి సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- ఖమ్మం లో 7 మున్సిపాలి టీలు, 1 కార్పొరేషన్ అన్నింటిలో మూడు రంగుల జెండా ఎగుర వేస్తాం...
  మంత్రి పొంగులేటి
- మంత్రి పొంగులేటి శ్రీని వాస్ రెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు

**సత్తుపల్లి, జనవరి 5 (ప్రజాజ్యోతి)** నాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యర్థులను చిత్తు చేసి రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని మార్చింది.. నేడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా ప్రజల ఆశీస్సులతో అదే రిపీట్ అవడం ఖాయం..ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రుల అండ ఉన్నది. ఉమ్మడి ఖమ్మం లో 7 మున్సి పాలిటీలు,1 కార్పొరేషన్ అన్నింటిలో మూడురంగుల జెండా ఎగురవేస్తాం. సత్తుపల్లి మున్సిపాలిటీ లో

మిగతా 2 లో...





# లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
  లేఔట్ అనుమతికి అప్రోచ్ రోడ్డు నిర్మాణం తప్పనిసరి
- వాటర్ బాడీస్ ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ లలో ఎటువంటి అనుమతులు ఇవ్వవద్దు
- జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** లేఔట్ అనుమతుల జారీలో నిబంధ నలను కట్టుదిట్టంగా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ ప్రజ్ఞా సమావేశ మందిరంలో జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో మునిసిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి పాల్గొ న్నారు. పెండింగ్ ఉన్న లేఔట్ అను మతులపై కలెక్టర్ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, ఇతర లైన్ డిపా ర్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, ప్రతి లే అవుట్ దరఖా స్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంత రాలను అడిగి తెలుసుకొని

మిగతా 2 లో...

# హోరెత్తిన కాంగ్రెస్ ప్రచార జోరు..

- వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ కాపా చంద్రక ళను అఖండ మెజార్టీతో గెలిపించండి - ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5, 6, 12 వార్డులలో గురువారం ప్రచా రాన్ని ఊరెత్తించారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ విస్తృతంగా పర్యటించి గడపగడపకు తిరుగుతూ, హస్తం గుర్తుకు ఓటు వేయా లని ఓటర్లను అభ్యర్థించారు. వందల మంది కాంగ్రెస్ కార్యకర్తలతో డప్పు నృత్యాలతో ర్యాలీగా బయలుదేరి ఆరో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కాపా చంద్రకళను వెంట బెట్టుకొని విస్తృతంగా ప్రచారం చేశారు హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ కి మున్సిపాలిటీ ఇవ్వాలని

మిగతా 2 లో...

# వైరా మున్సిపాలిటీలో
# కదం తొక్కిన గులాబీ దళం..

- నామ–పువ్వాడ–రోడ్ షో కు భారీ స్పందన...



**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 5 ప్రజాజ్యోతి** వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆ ర్ఎస్, సీపీఎం అభ్యర్థులు విజయాన్ని కాంక్షిస్తూ గురువారం బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, వైరా మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు ఆధ్వర్యంలో జరిగిన రోడ్ షో కు భారీ స్పందన లభించింది. అధిక సంఖ్యలో

మిగతా 2 లో...

## లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాలి

(మొదటి పేజీ తరువాయి...)

పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 12 డ్రాఫ్ట్ లేఔట్, 4 ఫైనల్ లేఔట్ లను కమిటీ పరిశీలించిందని అన్నారు. లేఔట్ అనుమతులను మంజూరు చేసే సమయంలో తప్పనిసరిగా ఎటువంటి వాటర్ బాడి ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో రాకుండా జాగ్రత్త పడాలని అన్నారు.లేఔట్ లో అప్రోచ్ రోడ్డు 18 మీటర్లు ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మేర భూమి లే ఔట్ లో కేటాయింపులు జరిగేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. లేఔట్ ప్రాంతం నీటి వనరులు,నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని, ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ లలో అనుమతులు జారీ చేయడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్, మండల సర్వేయర్, ఆర్డిఓ లు సంయుక్తంగా లేఔట్ దరఖాస్తును చుట్టు పక్కల సర్వే నెంబర్లను పరిశీలించి రిపోర్ట్ అందించాలని అన్నారు.లేఔట్ ప్రాంతంలో గతంలో ఏమైనా నీటి వనరులు ఉన్నాయా అని సంబంధిత అధికారులు క్షుణ్ణంగా సాంకేతికతను వినియోగిస్తూ పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. లేఔట్ ఆమోద ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని,నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని, మనం జారీ చేసిన అనుమతుల నిబంధనలను అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారు లేదో పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఎస్.డి.సి. ఎం. రాజేశ్వరి, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, పి ఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ. శ్రీనివాసా చారి, డిస్ట్రిక్ట్ టౌన్ కంట్రీ ప్లానింగ్ అధికారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రాజేందర్,ఏదులాపురం టౌన్ ప్లానింగ్ అధికారి, ఈఈ ఇరిగేషన్ శ్రీనివాస రెడ్డి, డీఈ ఇరిగేషన్ కే.రాజేష్,తహసీల్దార్లు రాంప్రసాద్,సైదులు,శ్వేత, అరుణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తీర్థాల జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయాన్ని రూరల్ ఏసీపీ, ఆర్టీసీ, ఆలయ కమిటీ, ఆలయ ఈవో తో కలసి అడిషనల్ డీసీపీ సందర్శించారు. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుడా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. నిర్వహకులు ఆలయ స్వాగత ద్వారం మొదలుకొని గర్భాలయం వరకు క్యూలైన్లు, చలువ పందిళ్లు, పరిసరాలు తిరిగి పరిశీలించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు, పార్కింగ్, ఆర్టీసీ బస్ స్టాప్, తదితర ప్రాంతాల దగ్గర బారికేట్ల ఏర్పాటు పరిశీలించి తగిన సూచనలు చేశారు.వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. స్నానపు ఘాట్, ఇతర ప్రాంతాలలో నిరంతర విద్యుత్ కోసం ట్రాన్స్ ఫార్మర్లు, జనరేటర్లు,అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండేవిధంగా అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. భక్తుల వాహనాల పార్కింగ్ కోసం కేటాయించిన స్థలంలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకొవాలన్నారు. కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి,ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మిరప తోటలో రైతు క్షేత్ర ప్రదర్శన




**కామేపల్లి ప్రజాజ్యోతి :** యూనిసెం అగ్రిటెక్ లిమిటెడ్ వారి యు.ఎస్.ఎం వైశాలి మిరప విత్తనంతోనే అధిక దిగుబడి ఇస్తుందని మౌనిక ఎంటర్ప్రైజెస్ ఖమ్మం తాళ్లూరి హరికృష్ణ యూనిసంఅగ్రిటెక్ లిమిటెడ్ వారి యుఎస్ఎమ్ వైశాలి మిరప విత్తనం తోనే అధిక దిగుబడి వస్తుందని మౌనిక ఎంటర్ప్రైజెస్ ఖమ్మం తుళ్లూరు హరికృష్ణ అన్నారు. కామేపల్లి మండలం బండిపాడు గ్రామంలో రైతు ముత్తెబోయిన నాగరాజు పండించినటువంటి మిరప రకము అయినా యూనిసెం అగ్రిటెక్ లిమిటెడ్ వారి యుఎస్ఎ వైశాలి రైతు పంట ప్రదర్శన క్షేత్రం కంపెనీకి ప్రతినిధులు నిర్వహించారు మెరుపు పంటను చుట్టుపక్కల గ్రామాల నుండి సుమారుగా 100 మంది రైతులు ఐదుగురు డీలర్లు క్షేత్ర ప్రదర్శన చేసి హర్షం వ్యక్తం చేశారు చూసిన ప్రతి రైతు ఇప్పుడున్న వాతావరణ పరిస్థితులలో యుఎస్ఎమ్ వైశాలి విత్తనం కాపు మంచి రంగుతో అధిక దిగుబడి శాతం కలిగి ఉన్న విత్తనాన్ని చూడలేదని రైతులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు రాంబాబు అశోక్ రైతులు పాల్గొన్నారు.

# ఏహోదా ఉన్నదని మీకు ఓటు వేస్తే అభివృద్ధి చేస్తారు

(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ , కార్పోరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు మున్సిపల్ ఎన్నికల బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నేతలు,మిత్రపక్షపార్టీల నాయకులతో కలిసి పెద్ద ఎత్తున నిర్వహించిన బైక్ ర్యాలీ, రోడ్ షో లో ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది.సత్తుపల్లి నియోజకవర్గానికి కావాల్సిన అభివృద్ధిని చేసి చూపే బాధ్యత నాదని సత్తుపల్లి పట్టణ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది.నిధులకు కొదువ లేదు,అభివృద్ధికి అడ్డులేదు, సత్తుపల్లి ప్రజలు చేయాల్సింది ఒక్కటే,ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో మీ దీవెనలతో సత్తుపల్లిలో 23 వార్డులకు 23 మంది కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం, సత్తుపల్లి మున్సిపాలిటీని కాంగ్రెస్ పరం చేయడం. సత్తుపల్లి సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. ప్రధాన సమస్యలుగా ఉన్నవాటిని రాబోయే కొద్ది రోజుల్లోనే పరిష్కరిస్తాం. ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు నిరుపయోగంగా ఉన్న పాత బేతుపల్లి కేనల్ భూమిలో ఇండ్లు కట్టిస్తాం, పురాతనంగా ఏర్పడినా కూడా దశాబ్ద కాలంగా సత్తుపల్లిలో మౌలిక వసతులు లేక ఇబ్బంది ఉంది. దాని నుండి విముక్తి కోసం ఇప్పటికే ఈ పట్టణానికి రూ. 15 కోట్లు మంజూరు చేయడం జరిగింది. త్వరలో మరో 25 కోట్లతో అన్ని మౌలికవసతుల సమస్యలను తీర్చుకుందాం. మైన్ పక్కన గల కాలనీలలో బొగ్గు కోసం బాంబుల పేల్చితే కుటుంబాలు ఇబ్బంది పడుతున్నారు, వారికి కూడ తగిన న్యాయం చేస్తాము, ప్రతిపక్షనాయలకులకు నా సలహా పగటి కలలు కనండి వాటి ఉహాల్లోనే మీ రాజకీయ జీవితం ముగింపు చేసుకొండి.రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని, మీ పార్టీని ఆదరించే రోజులు పోయినయి.ఏహోదా ఉన్నదని మీకు ఓటు వేస్తే అభివృద్ధి చేస్తారు.ఏ పనిచేయాలన్న అధికార ప్రభుత్వ నాయకులతోనే సాధ్యం. సత్తుపల్లి ప్రజలు విజ్ఞులైన వారు..ప్రత్యర్థుల మాటలు నమ్మకుండా మీరు వేసే ఓటు బూడిదలో పోసిన పన్నీరులా కాకుండా, ఒక్క ఓటు కూడ అన్నం మెతుకుల వలె కింద పడకుండా పక్కాగా చేతి గుర్తుమీద వేయాలని సత్తుపల్లి ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, గాదె చెన్నారావు పింగళి షామేలు, తోట సుజలా రాణి, కమల్ భాష దూదిపాల రాంబాబు, బొంతు వేణు,సుమలత, గ్రాండ్ మౌలాలి,జగన్నాథం శ్రీను, ప్రభాకర్ రెడ్డి, మట్టా ప్రసాద్, నాయుడు వెంకటేశ్వరావు,రాధిక, కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న వివిధ వార్డుల కౌన్సిలర్లు జమలయ్య నాగుల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## కదం తొక్కిన గులాబీ దళం...

(మొదటి పేజీ తరువాయి...)



నాయకులు, కార్యకర్తలు పాల్గొని రోడ్ షోను విజయవంతం చేసారు. ఈ సందర్భంగా ముందుగా వైరా ఎస్టీ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. అనంతరం పట్టణంలోని వివిధ వార్డుల్లో పర్యటించి ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థి కట్టా స్వరూప రాణి, బీఆర్ఎస్ రెండో వార్డు తిరుపతి శివకుమారి, మూడవ వార్డ్ అభ్యర్థి కారుకొండ బోసు, తొమ్మిదవ వార్డ్ సీపీఎం అభ్యర్థి గుడిమెట్ల రజిత, ఏడో వార్డు పనితి శాంతయ్య ఎనిమిదో వార్డు చిలుక కోటయ్య లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆయా వార్డుల్లో బీఆర్ఎస్, సీపీఎం నాయకులు, కార్యకర్తలతో కలిసి రోడ్ షో నిర్వహించి ఇంటింటా ప్రచారం చేపట్టారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ "కాంగ్రెస్ బాకీ కార్డు"లను ఇంటింటికి పంపిణీ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఈ సందర్భంగా వారు విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు గుర్తు చేస్తూ మరోసారి బీఆర్ఎస్ కు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ శాసన సభ్యురాలు బానోత్ చంద్రావతి, సీపీఎం పార్టీ డివిజన్ సెక్రటరీ వీరభద్రం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, నియోజకవర్గ నాయకురాలు బానోత్ మంజుల, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు, వైరా రూరల్, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, అప్పం సురేష్, మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జునరావు, వనమా వీశ్వేశ్వర రావు, బీఆర్ఎస్ ఖమ్మం కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, రఘునాథపాలెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీరు నాయక్, బీఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, ముత్యాల వెంకట అప్పారావు, షేక్ లాల్ మొహమ్మద్, పట్టణ మహిళా అధ్యక్షురాలు బానోత్ సక్కు బాయి, నాయకులు ఎదునూరి శ్రీను, వాకదాని కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు, వైరా పట్టణ, రూరల్ మండల నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు గొల్లపూడి హరికృష్ణ, మోరంపూడి సాయి, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, సద్దాం, విజయ్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## హోరెత్తిన కాంగ్రెస్ ప్రచార జోరు..



(మొదటి పేజీ తరువాయి...)

ఓటర్లకు చెప్పారు. ఎంతోమందికి సేవ చేసిన వైద్యురాలు డాక్టర్ కాపా చంద్రకళకి ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అంతకు ముందు ఐదవ వార్డ్ లో ప్రారంభమైన ర్యాలీ పొత్తులో భాగంగా సిపిఐ కేటాయించిన అక్కడి అభ్యర్థి మిట్టపల్లి రాఘవరావుతో కలిసి ప్రచారం చేశారు. ఐదవ వార్డ్ లో కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి రాఘవరావు గెలిపించాలని వార్డు ప్రజలకు పిలుపునిచ్చారు. ఐదవ అభ్యర్థి డాక్టర్ చంద్రకళ దంపతులను ఓపెన్ టాప్ జీపులో బస్టాండ్ ఎదురుగా ఉన్న ప్రధాన రహదారి పక్కన బహిరంగ సభలో ఎమ్మెల్యే ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చామని బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించి మహిళలకు ఆర్థిక చేయూతని ఇచ్చామన్నారు. అదేవిధంగా రైతులకు రైతు భరోసాతో ఆర్థిక చేయుత కల్పిస్తున్నామన్నారు. పేదలకు ఉచిత కరెంటు అందిస్తున్నామని, కాంగ్రెస్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. అర్థం గుర్తుపై ఓట్లు వేసి గెలిపిస్తే మున్సిపాలిటీ అన్నిరకాల అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అనంతరం 12వ వార్డులో ప్రచారం చేస్తూ అక్కడి అభ్యర్థి మిట్టపల్లి కృష్ణవేణి తో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు హస్తం గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీ ఇవ్వాలని ప్రజలకు సూచించారు గాంధీ చౌక్ లో మిట్టపల్లి నాగీ ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. వార్డులు అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఓట్లు వేసి గెలిపించాలన్నారు ఓటర్లను కోరారు. ఎమ్మెల్యే తో పాటు జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ, హస్త కళల చైర్మన్ నాయుడు సత్యం, మార్క్ ఫెడ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బొర్ర రాజశేఖర్ మాజీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, గంగారావు, ఠాగూర్ ప్రిన్సిపాల్ సంక్రాంతి రవికుమార్ , టిడిపి నాయకులు చెరుకూరి చలపతి సురేందర్, శ్రీనివాసరావు, కార్తీక్ కాంగ్రెస్ టిడిపి సీపీఐ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఇల్లందు మున్సిపాలిటీ ప్రచారంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లి బాబు యాదవ్

**కామేపల్లి, ప్రజాజ్యోతి :** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పేద బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధి దేయంగా పని చేస్తుందని ఇలాంటి అవినీతికి అవకాశం ఇవ్వకుండా పాలన అందిస్తుందని మల్లి బాబు యాదవ్ పేర్కొన్నారు. ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు అభ్యర్థి అయిన వెంకటలక్ష్మి 12వ వార్డు అభ్యర్థి అయిన రంప రమ్య 3వ వార్డు అభ్యర్థి అయిన మడుగు సాయి సుధా లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ జెడ్పిటిసి డిసిసిబి మల్లి బాబు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్ పత్ అహ్మద్ గింజల నర్సిరెడ్డి రాంరెడ్డి జగన్నాథరెడ్డి దమ్మలపాటి సత్యం నల్లమోతు లక్ష్మయ్య వెంకట నరసయ్య తోటకూర శివయ్య ఆశా బాయ్ సీత లావణ్య ధనలక్ష్మి రాంబాబు ఈశ్వర్ రవి రాజేష్ జంపన్న యాదగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.





# యూరియా ఇబ్బందులను పట్టించుకోవాలి

- కోదండరామ్ పర్యటను విజయవంతం చేయాలి
- టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి :**యూరియా కోసం రైతులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని ప్రభుత్వం పట్టించుకోవాలని తెలంగాణ జన సమితి జిల్లా ఇంచార్జీ గోపగాని. శంకర్రావు కోరారు. కోదండరామ్ పర్యటన ను విజయవంతం చేయాలని కోరుతూ మండలంలో గురువారం వివిధ గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... యూరియా కోసం ప్రవేశపెట్టిన యాఫ్ సాంకేతిక సమస్యలు తలెత్తున్నాయని అన్నారు. దీని వలన రైతులు యూరియా కోసం పరుగులు తీస్తున్నారని అన్నారు. యూరియా కష్టాలను తొలిగి చేందుకు వెంటనే యాఫ్ ను తొలిగించి రైతులకు సరిపడా సరఫరా చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు కోసం కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. అందులో భాగంగానే ఈ నెల 12 న నేలకొండపల్లి లో పార్టీ పాలేరు నియోజకవర్గ సమావేశంను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంకు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరామ్ హజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భవిష్యత్ పోరాటాల పై రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. కావునా సమావేశం ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, బీ.రాజేందర్, తీగ రాములు, అంబటి వెంకటేశ్వర్లు, బోయిన రామనాధం, గార్లపాటి సత్యనారాయణ, కొంగర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 7వ వార్డు ముమ్మర ప్రచారంలో నసిమా షరీఫ్

- కాంగ్రెస్ అభివృద్ధి,సంక్షేమ పథకాలు గెలిపిస్తాయి నసిమా షరీఫ్



**సత్తుపల్లి ఫిబ్రవరి05(ప్రజా జ్యోతి ):**సత్తుపల్లి మున్సిపాలిటీ ఎలక్షన్లో భాగంగా రోజురోజుకీ ఎలక్షన్ రాజకీయ వేడి పుట్టిస్తుంది. 7వ వార్డులో స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ పెద్దలు అధిష్టానం అండదండలతోటి నసిమా షరీఫ్ ముమ్మర ప్రచారం ప్రారంభించారు. ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ, నిరుపేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, కరోనా వంటి విపత్కర సమయాలలో మా కుటుంబం ఎంతోమందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిందని, రాజీవ్ కాలనీలో ఎవరికి ఎటువంటి ఇబ్బంది ఉన్న అందరి సహాయ సహకారాలు తీసుకొని అండగా మేమున్నాము అంటూ భరోసా కల్పించి, ఎటువంటి ఇబ్బందులు లేకుండా తోడుగా ఉంటున్నామని ప్రజాసేవ చేసేందుకు అధిష్టానం, పెద్దలు అవకాశం కల్పించారని,వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉంటూ, ప్రతి ఒక్కరికి సహాయంగా ఉంటానని,ఎటువంటి ఇబ్బంది కూడా రానీయనని మీరందరూ నన్ను ఆదరించి గెలిపిస్తే,మరింత సేవలు చేస్తానని,పెద్దల ఆశీస్సులు ఉన్నాయని అభివృద్ధిలో ముందు ఉంచుతానని, ఏ నిర్ణయం తీసుకున్న అందరూ కలిసి సమిష్టిగా అభివృద్ధి చేసే విధంగా నిర్ణయం తీసుకుందా మని, హస్తం గుర్తుపై మీ ఓటు వేసి మంచి మెజారిటీతో గెలిపించాలని, కాంగ్రెస్ అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలు గడపగడపకు వివరిస్తూ, అందరితో మాట్లాడుతూ అభివృద్ధికి తోడుంటాను, ఆశీర్వదించండి అంటూ ప్రచారాన్ని జోరుగా సాగించారు. మీరందరూ కచ్చితంగా గెలిపించి రాజీవ్ కాలనీ అభివృద్ధి,పురోగతిని మార్చుకుందామని, మీలో ఒకరిగా ఆశీర్వదించి,మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరినారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. ఈనెల 11న జరిగే ఎలక్షన్లో మీ అమూల్యమైన ఓటు వేయాలని ప్రతి ఒక్కరిని ఆకాంక్షించారు.

## ఖమ్మం గవర్నమెంట్ హాస్పటల్ అంబులెన్స్ యూనియన్ అసోసియేషన్ ఎన్నిక

- అధ్యక్షులుగా బానోత్ మల్సూర్
- ప్రధాన కార్యదర్శిగా చింతల రవి



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):** ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ అంబులెన్స్ యూనియన్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు ఎన్నిక రెండు సంవత్సరాలకు ఒకసారి ఉంటుంది ఎన్నికలో నూతనంగా అధ్యక్ష కార్యదర్శులు ఎన్నుకోవడం జరిగింది దాంతోపాటు కమిటీ బాధ్యులను కూడా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలలో ఏకగ్రీవంగా అధ్యక్షులుగా బానోతు మల్సూరు ప్రధాన కార్యదర్శిగా చింతల రవి లను ఎన్నుకోవడం జరిగింది వర్కింగ్ ప్రెసిడెంట్ జాకీర్, ఉపాధ్యక్షులుగా సురేష్, ఆముదాల వెంకన్న, కోశాధికారిగా రాజేష్ జాయింట్ సెక్రటరీలుగా రఫీ, సుందర్, గౌరవ సలహాదారులుగా జి.వెంకటేశ్వర్లు, వినయ్ ఉపేందర్,మైధులు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సీనియర్ సభ్యులు డ్రైవర్లు టెక్నీషియన్లు మొదలగువారు పాల్గొని ఈ ఎన్నికని విజయవంతం చేశారు అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన వారందరికీ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకుందున్న వారికి అభినందనలు తెలిపారు ఈ కమిటీని అన్నివేళలా ఏ కార్మికుడికైనా ఇబ్బంది కలిగిన పరిస్థితులలో వారికి అండగా ఉంటామని వారి కష్టసుఖాలలో పాలు పంచుకుంటామని కమిటీ అందరినీ సమాన భావంతో సమ భావముతో సమ భావముతో చూస్తామని అధ్యక్ష కార్యదర్శులుగా మేము వారికి హామీ ఇస్తూ ఈరెండు సంవత్సరాలు మాబాధ్యత ప్రకారము అందరినీ కలుపుకొని ఎవరిని వేరుగా చూడకుండా యూనియన్ మొత్తము ఒకేలా ఉండేటట్టు ముందుకు తీసుకుపోతామని మేము మాకిచ్చిన గురుతుల బాధ్యతను సక్రమంగా వినియోగిస్తామని ఎవరిని ఇబ్బంది పెట్టే పరిస్థితి ఉండదని మీకు మేము ప్రమాణం చేసి చెప్తున్నాను అని అధ్యక్ష కార్యదర్శులు ఎన్నికైనటువంటి మల్సూరు రవిలు సభ్యులకి మాట ఇచ్చారు. ఈ కార్యక్రమం చేసినందుకు పెద్దలకి అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## హస్నాబాద్ బిఆర్ఎస్ పార్టీ గ్రామం శాఖ మాజీ అధ్యక్షులు కొత్త వెంకన్న (పాల) బహిష్కరణ వేటు

- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాషగొని వీరన్న



**తిరుమలాయపాలెం ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి ):**తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామంలో గత స్థానిక సంస్థల ఎన్నికల నుంచీ బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగించే విధంగా, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తూ, పార్టీపై దుష్ప్రచారం చేస్తూ పార్టీని నిర్వీర్యం చేయడానికి పాల్పడిన హస్నాబాద్ బీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కొత్త వెంకన్న (పాల) ను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని ఈ నిర్ణయం పాలేరు మాజీ ఎమ్మెల్యే గౌరవనీయులు శ్రీ కందాల ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు,ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు & ఎమ్మెల్సీ గౌరవనీయులు శ్రీ తాతా మధుసూదన్ సూచనల ప్రకారం,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీ భాషబోయిన వీరన్న హస్నాబాద్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో తీసుకున్న పార్టీ నిర్ణయం. నేటి నుండి కొత్త వెంకన్న కు బీఆర్ఎస్ పార్టీతో ఎలాంటి సంబంధాలు ఉండవని మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న స్పష్టం చేశారు. అదేవిధంగా, హస్నాబాద్ గ్రామంలో జరిగిన వార్డు నెంబర్ సమావేశంలో బీఆర్ఎస్ వార్డు నాయకుల పై జరిగిన దాడిని పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలు మరల జరగకుండా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రానున్న కాలంలో బీఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రజాస్వామ్యబద్ధంగా, చట్టబద్ధంగా ప్రతి అం శానికి తగిన సమాధానం ఇవ్వబడుతుందని వారు పేర్కొన్నారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీ భాషబోయిన వీరన్న హస్నాబాద్ సర్పంచ్ కొవ్వూరి పద్మ సత్తిరెడ్డి ,చంద్రు తండా మాజీ సర్పంచ్ బోడ మంచా నాయక్,మండల పార్టీ మైనార్టీ అధ్యక్షులు, గోల్ తండా ఉపసర్పంచ్ చందు షేక్, పోట్ల జగదీష్, వేణు, సం దీప్ రెడ్డి, మాగి వెంకన్న, మోటబోతుల పద్మప్రియ శ్రీను, తండా అంజయ్య, పల్లి వినోద్, కొత్తపల్లి వెంకటరెడ్డి, సీతారామరెడ్డి, కాశి మల్ల మహేందర్, మాగి లక్ష్మయ్య, పల్లి భాస్కర్, పసలాది రవి, గుండ గాని వీరన్న గౌడ్, మాగి సతీష్ పాల్గొన్నారు.

## ఆడబిడ్డగా ఆశీర్వదించండి.. అభినందించండి... గెలిపించండి మంగతాయారు

- 2వ వార్డ్ స్వతంత్ర అభ్యర్థిగా మంగతాయారు
- ప్రజాసేవ చేసేందుకే మీ ముందుకు వస్తున్నాను
- 10 సం.. పార్టీకి పనిచేసినా ఆదరణ లేదు



**సత్తుపల్లి ఫిబ్రవరి05(ప్రజా జ్యోతి ):**స్థానిక మున్సిపల్ ఎలక్షన్ రోజురోజుకీ దగ్గర అవుతూ ఉండటంతో ప్రచారం జోరుగా సాగుతుంది. 2వ వార్డ్ అభ్యర్థి స్వతంత్ర అభ్యర్థిగా మాధురి మధు సతీమణి మానుకోట మంగతాయారు స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పది సంవత్సరాలు ఒక పార్టీకి పనిచేసినా ఆదరణ లేదని, స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నానని,ప్రజాసేవ చేసేందుకు ముందుకు వచ్చానని,ఒక ఆడబిడ్డగా ఆదరించి,గెలిపించి, ఆశీర్వదిస్తే వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. గురువారం వార్డులోని గడపగడపకు తిరుగుతూ కుర్చీ గుర్తు చూపిస్తూ,అభివృద్ధి చేస్తానని మీరందరూ సహకరించాలని ఓటర్ మహాశయులకు విన్నవించుకున్నారు. మీ మనిషిగా,అభివృద్ధి చేస్తానని,మాయ మాటలకు తావివ్వనని,అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టాలని తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుంచి ప్రజాసేవలో మా కుటుంబం ఉంటుందని,అనేక దేవాలయాలకు చైర్మన్ చేసిన ఘనత, గణనాథుని విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేసి ప్రజలకు అందిస్తున్నామని, ఈసారి ప్రజా సేవ చేసేందుకు అవకాశం వచ్చింది గనుక, మీరందరూ కుర్చీ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వార్డ్ ప్రజలకు తెలిపారు.

## సామాజిక సేవలో ముందంజ వేసిన మాంట్ ఫోర్ట్ స్కూల్ చారిటీ డ్రైవ్





**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి ):**ఖమ్మం పట్టణంలోని మాంట్ ఫోర్ట్ హైస్కూల్ లో మానవత్వం సేవాభావం సామాజిక బాధ్యతలను పెంపొందించాలనే ఉద్దేశంతో దాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని బట్టలు బియ్యం పప్పులు చక్కెర నూనె సబ్బులు డిటర్జెంట్లు గోధుమపిండి తదితర నిత్యావసర వస్తువులను సేకరించారు. సేకరించిన ఈ వస్తువులను కరుణగిరిలో గల జ్యోతి నిలయం చెవిటి మూగ, అంధ పాఠశాలకు అన్నం ఫౌండేషన్ కుఅందజేసి అవసరంలో ఉన్న పేదకుటుంబాలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సేవాభావం దయ సహానుభూతి వంటి విలువలను నాటడం ఎంతో ప్రశంసనీయం అని పాఠశాల యాజమాన్యం తెలిపింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొనడం ఆనందదాయకమని ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తల్లిదండ్రులకు విద్యార్థులకు ఉపాధ్యాయులకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేశారు

## 9వ వార్డులో కట్ల సంతోష్ గెలుపు ఖాయంగా కనిపిస్తుంది.. ఎమ్మెల్యే



**ఖమ్మం వైరా ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి:** వైరా పురపాలక పరిధిలోని తొమ్మిదవ వార్డులో కట్ల సంతోష్ ప్రచారం చాపకింద నీరుల సాగుతుంది. గత రెండు రోజులుగా ప్ ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి ఓట్లు అడగటంతో పాటు సమస్యలను తెలుసుకుంటున్నారు. తన గెలుపు కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తాను గెలిస్తే ఇందిరమ్మ కాలనీకి ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నారు. ఎమ్మెల్యే గారి సహకారంతో అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. ఈ క్రమంలో గురువారం ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ 9వ వార్డులోకి ప్రవేశించి ఓటర్లను కలిసి హస్తం గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నో ఏళ్లుగా ముంపు ప్రాంతంగా ఉన్న ఇందిరమ్మ కాలనీకి కరకట్ట ఏర్పాటు చేయడం కోసం ప్రపోజల్ పంపానని కాలనీవాసులకు వివరించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి కట్ల సంతోష్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లును కోరారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ బోల్ల గంగారావు, మహేష్, కృష్ణ, సూర్యదేవర శ్రీధర్, కాలనీవాసులు మహిళలు పెద్ద ఎత్తున ఉన్నారు.

## అనారోగ్యంతో టీడీపీ కార్యకర్త మృతి

- బండ్ల రాము చౌదరి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన టిడిపి మాజీ ప్రధాన కార్యదర్శి, అడక్ కమిటీ సభ్యులు హరిచంద్ర



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:**ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీకి చెందిన టీడీపీ కార్యకర్త బండ్ల రామ చౌదరి గురువారం తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి, అడుహక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్ చంద్ర, మృతుడి పార్థివదేహాన్ని సందర్శించి, పార్టీ జెండాను కప్పి ఘనంగా నివాళులర్పించారు.కుటుంబ సభ్యుల్ని ఓదార్చి, అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.

## అంగరంగ వైభవంగా డాక్టర్ గంగరాజు జన్మదిన వేడుకలు



**కల్లూరు, ఫిబ్రవరి 05 : ప్రజా జ్యోతి :**కల్లూరు మండలం తాళ్లూరు వెంకటాపురం గ్రామంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రముఖ వైద్యులు డాక్టర్ వేము గంగరాజు జన్మదిన వేడుకలను పల్లెలో పల్లె గ్రామస్తులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అనంతరం ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పోలీస్ ప్రెస్ అండ్ మీడియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పేద ప్రజలు ఆశా జ్యోతి గా అష్టాది వర్గాల ప్రజల హృదయాలలో మంచి ముద్ర వేసుకున్న వేము గంగరాజు అని అన్నారు. అంతే కాకుండా మండల పరిధి పెద్దకొరుకొండి గ్రామంలో రైతు కుటుంబం నేపద్య కలిగిన వేము ఇస్సాకు రత్తమ్మ దంపతులకు సంతానం అయిన డాక్టర్ గంగరాజు తెలియని వ్యక్తి ఉండరని అన్నారు. ఇంకా జీవితంలో ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అదేవిధంగా ఆ భగవంతుడు అష్టైశ్వర్యాలతో ఆరోగ్య వంతులు గా ఉంటూ ప్రజలు వైద్య సేవలు అందించాలని శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో సొంబత్తిని కృష్ణ, జొన్నలగడ్డ శ్రీనివాసరావు జొన్నలగడ్డ బాలరాజు, రాంబాబు, దాసురావు, సుందరరావు, తంబి, మర్సకట్ల చిన్న దుర్గయ్య, సామెలు, దావీదు, జోజి, బాలరాజు, భాస్కర్, రామకృష్ణ, సుందరి, మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వార్ వన్ సైడ్ అంటున్న కొమరగిరి సత్యవతి సుమన్

- మూడవ డివిజన్ నాయుడుపేట ఇంటింటి ప్రచారంలో సత్యవతి సుమన్




**ఖమ్మం రూరల్ ప్రజాజ్యోతి :**ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల మూడో డివిజన్ నాయుడుపేట గ్రామంలో సిపిఐ పార్టీ బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థిని కొమరగిరి సత్యవతి సుమన్ విజయాన్ని కాంక్షిస్తూ గ్రామంలో కార్యకర్తలు నాయకులు కుటుంబ సభ్యులు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సత్యవతి సుమన్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేశానని కానీ ఈ మధ్యకాలంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వ్యక్తికి పార్టీ టికెట్ ఇచ్చారని అందుకే నాయుడుపేట గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు ఇండిపెండెంట్ అభ్యర్థినిగా పోటీ చేస్తున్నానని తన గుర్తు గ్యాస్ పొయ్యి గుర్తుపై ఓటేసి నన్ను గెలిపించాలని కోరారు నాయుడుపేట గ్రామంలో నన్ను గెలిపించి ప్రజా పరిపాలన కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా మల్లయ్య సిపిఐ నాయకులు రావుల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజమైన పార్టీ కార్యకర్తకు టికెట్ ఇవ్వలేదు కాబట్టి గతంలో పార్టీ కోసం పనిచేసిన సత్యవతి సమన్ ఇండిపెండెంట్ అభ్యర్థిని గా నిలబెట్టామని నాయుడుపేట మూడో డివిజన్ కార్యకర్తలు అభిమానులు స్నేహితులు బంధువులు అందరూ గ్యాస్ పోయి గుర్తుపై మీద ఓటు వేసి గెలిపించాలని అన్నారు. సత్యవతి సుమన్ కు సిపిఐ మద్దతు తెలిపిందని సిపిఐ గ్రామ నాయకులు రావుల శ్రీనివాస్ తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సూదగాని జగదీష్ షేక్ మదర్ సాహెబ్ లక్ష్మీనారాయణ అంకతి దామోదర్ యాట సతీష్ దావా శ్రీను అరవపల్లి రవి షేక్ సాజిత దావా సుజాత సిద్ధంశెట్టి సంధ్య సిపిఐ నాయకులు రావుల శ్రీనివాస్ పసుపులేటి శీను పసుపులేటి లక్ష్మయ్య రావుల విజయలక్ష్మి పసుపులేటి అంజిబాబు కార్యకర్తలు అభిమానులు బంధువులు స్నేహితులు మహిళలు భారీ ఎత్తున హాజరయ్యారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరచాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి
- ఫిబ్రవరి నెలాఖరుకు సీవరేజ్, టాయిలెట్స్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి
- ఔట్ పేషెంట్ సేవలు మెరుగ్గా అందించేందుకు ముగ్గురు డేటా ఎంట్రీ ఆపరేటర్ల నియామకం
- 7 రోజుల వ్యవధిలో లిఫ్ట్ మరమ్మత్తు పూర్తి చేయాలి
- మార్చి 15 నాటికి ఎస్.టి.పి. నిర్మాణం పూర్తి
- ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో ఆసుపత్రి సిబ్బంది హాజరు
- ఖమ్మం జనరల్ ఆసుపత్రి పని తీరు, పెండింగ్ పనులపై వివిధ విభాగాల వైద్యులు, అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**ఖమ్మం జనరల్ ఆసుపత్రి ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలందిస్తూ, ఆసుపత్రిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని ప్రజ్ఞ మీటింగ్ హాల్ లో గురువారం ఖమ్మం జనరల్ ఆసుపత్రి పని తీరు, ఆసుపత్రిలో ఉన్న పెండింగ్ అభివృద్ధి పనులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ,మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఆసుపత్రి వైద్య అధికారులు,మున్సిపల్, మిషన్ భగీరథ,సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ఖమ్మం ఆసుపత్రిలో వసతులు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ సిబ్బంది,వైద్యులు అందుబాటులో ఉండటం లేదని, ఫిర్యాదులు వస్తున్నాయని, ఈ పద్దతిలో వెంటనే మార్పు రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు.రెండు వారాలకు ఒకసారి ఆసుపత్రి పని తీరుపై ఖమ్మం మున్సిపల్ కమీషనర్ రివ్యూ నిర్వహించాలని అన్నారు.ఆసుపత్రిలోని 10 స్పెషల్ రూమ్ మరమ్మత్తు పనులు మునిసిపల్ కార్పోరేషన్ ద్వారా చేపట్టి 15 రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఎమర్జెన్సీ సమయంలో వినియోగించేందుకు జిజిహెచ్ వద్ద 5 లక్షల రూపాయలు నిరంతరం అందుబాటులో పెడతామని, ఏ విభాగంలోనైనా వైద్య పరికరాలు, యంత్రాలు అవసరం ఉంటే, వెంటనే కొనుగోలు చేయాలని, ఆసుపత్రిలో కోటి 65 లక్షలతో చేపట్టిన టాయిలెట్స్ లను రాబోయే నెల రోజుల వ్యవధిలో 100 శాతం పూర్తి చేసి, టాయిలెట్స్ నిర్మాణంతో పాటు వాటి నిర్వహణకు కూడా చర్యలు తీసుకోవాలన్నారు.ఆసుపత్రిలో ఆర్.ఎం.ఓ. లను నియమించి పాలన వ్యవహారాలు వారికి అప్పగించాలని కలెక్టర్ సూచించారు. ఎం.సి.హెచ్. లోని సీవర్ లైన్స్, టాయిలెట్స్ పనులు ఫిబ్రవరి నెలాఖరు వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి ముందు ఉన్న ఖాళీ స్థలంలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని కలెక్టర్ తెలిపారు.ఓపి రిజిస్ట్రేషన్ కోసం ప్రత్యేక బ్లాక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఓపి కోసం 3 డేటా ఎంట్రీ ఆపరేటర్ లను తాత్కాలిక ప్రాతిపదికన నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో లిఫ్ట్ మరమ్మత్తు పనులు పూర్తి కాకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేసి, 7 రోజుల్లో లిఫ్ట్ పని చేయాలన్నారు.ఆసుపత్రి అవసరాల కోసం ప్రస్తుత వాటర్ సంప్ సరిపోవడం లేదని,మరో 200 కేఎల్ సామర్థ్యంతో కూడిన సంప్ నిర్మించాలని అన్నారు. వర్షా కాలం ముందే ఆసుపత్రి భవనం నుండి ఎక్కడా వాటర్ లీకేజి కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఎస్.టీ.పి. పెండింగ్ నిర్మాణ పనులను మరొక కాంట్రాక్టర్ తో చేపట్టి మార్చి 15 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఆసుపత్రిలో అవసరమైన ఫైర్ సేఫ్టీ పనులు, సిసి కెమెరాల ఏర్పాటు మార్చి 15 నాటికి ఏర్పాటు చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమీషనర్ కు సూచించారు.ఆసుపత్రి వద్ద రోడ్డు పై స్పీడ్ బ్రేకర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన భద్రత ఏర్పాట్లు ఉండాలన్నారు.ఆసుపత్రిలో అవసరమైన అంతర్గత రోడ్లు, ఫుట్ పాత్ తో సహా నిర్మాణ పనులు చేపట్టి నెలాఖరు వరకు పూర్తి చేయాలని అన్నారు.నెలకు 55 లక్షలు ఖర్చు చేస్తున్నప్పటికీ ఆసుపత్రిలో ఆశించిన స్థాయిలో పారిశుద్ధ్యం ఉండటం లేదని కలెక్టర్ అన్నారు. పారిశుద్ధ్య పని తీరు సరిగ్గా లేదంటూ సంబంధిత ఏజెన్సీలకు నోటీసు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశుద్ధ్యం పని తీరు ఇంప్రూవ్ కాని పక్షంలో సదరు ఏజెన్సీ రద్దు చేయాలని డీఎంఈకు లేఖ రాయాలని అన్నారు.ఆసుపత్రిలో ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో పారిశుద్ధ్య సిబ్బంది హాజరు నమోదయ్యేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎఫ్.ఆర్.ఎస్. హాజరు రిపోర్ట్ ఆధారంగా పారిశుద్ధ్య సిబ్బందికి సంబంధించి జీతాలు చెల్లింపు చేయాలని అన్నారు.బయో మెడికల్ వేస్ట్ డిస్పోజల్ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఫిబ్రవరి 11 నాటికి బయో మెడికల్ ఇంజనీర్ తాత్కాలికంగా నియామకం చేపట్టాలని, ఆసుపత్రి కోసం అవసరమైన సామాగ్రి కొనుగోలుకు అందించిన ప్రతిపాదనలు ఫాలో అప్ చేస్తూ త్వరగా ఆసుపత్రికి చేరేలా చూడాలని, టిఫ్ఫా స్కానింగ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.గత 3 నెలలుగా జనరల్ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య తగ్గుతుందని అన్నారు.అత్యంత క్లిష్టమైన హై రిస్క్ కేసులను గాంధీ ఆసుపత్రికి రిఫర్ చేసిన తర్వాత ఆ కేసులను ఫాలో అప్ చేయాలన్నారు.ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, మునిసిపల్ సహాయ కమిషనర్ అనిల్ కుమార్, వివిధ విభాగాల వైద్య అధికారులు,మిషన్ భగీరథ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల మరియు కళాశాలకు సిమెంట్ బల్లల వితరణ చేసిన కుంద కోటేశ్వరావును సన్మానించిన పేరెంట్స్

ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి మండల పరిధిలో సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల లో పేరెంట్స్ మరియు విద్యార్థినులు సిబ్బంది సౌకర్యార్థం సిమెంట్ బల్లల అవసరాన్ని గత పేరెంట్స్ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు ఎన్ టి ఆర్ జిల్లా గంపలగూడెం పట్టణానికి చెందిన కుందా కోటేశ్వరావు ని వితరణ కోరగా సానుకూలంగా స్పందించి సుమారు 25 వేల రూపాయల విలువ చేసే 10 సిమెంట్ బల్లల ను గురుకుల పాఠశాల కు అందించగా మా గురుకుల పాఠశాల పేరెంట్స్ పిల్లలు మరియు సిబ్బంది అందరి తరుపున అభినందనలు కృతజ్ఞతలు తెలుపుతూ వారి స్వగృహం లో గౌరవ కుందా కోటేశ్వరావు గారిని షాలువాతో సత్కరించి జమాలాపురం స్వయంబు శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదాన్ని నూతన సంవత్సర క్యాలెండర్ ను అంద చేసి వారు గత కొన్ని సంవత్సరాలుగా కొన్ని వేల సిమెంట్ బల్లాలను ఖమ్మం ఎన్ టి ఆర్ కృష్ణ జిల్లాల పరిధిలో ని గ్రామాల్లో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయడమే కాక ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఉండటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారి సహాయ సహకారాలు ఎప్పుడూ తమ పాఠశాలకు ఉండాలని కోరారు అలాగే ఆ బల్లలను స్కూల్ ప్రాంగనం లో ఏర్పాటు చేయడానికి సహకరించిన సిబ్బంది మరియు ప్రతి ఒక్కరికి దన్యవాదనములు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ చిట్టిబాబు సగ్గుర్తి ముత్యాల రావు ముల్లంగి లాజర్ ఇనపనూరి నాగేశ్వర్ రావు మొదుగు రాజు నంద్రు వెంకటరత్నం ఇనాపనూరి రవి కుమార్ పాల్గొన్నారు.



# పండితాపురం సంతలో అధిక మద్యం సేవించి వ్యక్తి మృతి



కామేపల్లి ప్రజాజ్యోతి: అధిక మద్యం సేవించి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలం లోని పండితాపురం పశువుల సంతలో చోటుచేసుకుంది కామేపల్లి ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి రఘునాధపాలెం మండలం వీర్లపూడి గ్రామానికి చెందిన లావుడియా బాలు 56 బుధవారం పండితాపురం పశువుల సంతకు వెళ్తానని ఇంట్లో చెప్పి తమ గ్రామం నుండి బయలుదేరి పండితాపురం పశువుల సంతకు చేరుకున్నాడు తాను విపరీతంగా మద్యం సేవించి ఇంటికి వెళ్ళకుండా సంత ఆవరణలో రాత్రి నిద్రించాడు గురువారం ఉదయం సంతను శుభ్రం చేయడానికి గ్రామపంచాయతీ సిబ్బంది రావడంతో నిద్రపోతున్న బాలును ఎంత లేపిన లేవకపోవడంతో చనిపోయాడని నిర్ధారించుకుని గ్రామపంచాయతీ సిబ్బంది సమాచారం అందించినట్లు ఎస్సై తెలిపారు మృతుడి కుమారుడు నాగేంద్రబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దార్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# 8 వ వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం పసుమర్తి

- భారీ ర్యాలీలతో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న అభ్యర్థి లక్కినేని సతీష్



కల్లూరు, ఫిబ్రవరి 05 ప్రజాజ్యోతి : కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల బరిలో 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్కినేని సతీష్ కు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు మున్సిపాలిటీలో కిష్టయ్య బంజర మరియు బ్రహ్మంగారి కాలనీ లలో భారీ జన సంద్రం తో కలిసి ముమ్మరంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రా అభివృద్ధి పథంలో భాగంగా ప్రజా పాలన తీసుకొచ్చిన రైతు రుణమాఫీ రైతు బోనస్, బీమా, ఇందిరమ్మ గృహ నిర్మాణాలు చేపట్టి గృహ జ్యోతి రూపంలో ఉచిత కరెంట్, మరియు మండలంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ ఏర్పాటు. మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరి తదితర కార్యక్రమాలకు రూపకల్పన చేసి రాష్ట్ర అభివృద్ధిలో భాగమైన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, గృహ నిర్మాణ మరియు రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతారు. ఆ అభివృద్ధిలో మున్సిపాలిటీ ప్రజలు భాగమై జరుగునున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్కినేని సతీష్ విజయం కట్టబెట్టాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు, జంగం నరసింహారావు, కంభం పాటి పుల్లాచారి, తోట సుబ్బారావు, బొడ్డు రాఘవులు, పెరిక సుబ్బారావు, అధిక సంఖ్యలో మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మన గ్రామంలో అభివృద్ధి చేసిన వారికే ఓటేయండి......

- ముస్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారం.....
- 9వ డివిజన్ అభ్యర్ధి కందుకూరి శేషమ్మ....



ఖమ్మం రూరల్, ప్రజాజ్యోతి : ఏదులాపురం మున్సిపాలిటీలోని 9వ డివిజన్ అభ్యర్థి విస్తృత ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓటు వేయండి అంటూ ఏదిలాపురం మున్సిపాలిటీ 9వ వార్డు అభ్యర్థి కందుకూరి శేషమ్మ, వెంకటనారాయణ గురువారం తమ వార్డులో ప్రతి గడపకు వెళ్లి ఓటును అభ్యర్థించారు.ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి హస్తం గుర్తుకి ఓటేయాలని,అధికారంలో ఉన్న పార్టీని గెలిపించుకుంటే మన గ్రామాలను అభివృద్ధి పదంలో నడపడానికి మీ అందరి కృషి కావాలని కోరారు. ఈనెల 11వ తారీఖున జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో తొమ్మిదో వార్డ్ అభ్యర్థి కందుకూరి శేషమ్మ హస్తం గుర్తుపై అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో బైరు హరునాద్ బాబు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధిర 15వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి మరికంటి రాజేశ్వరి కు మద్దతుగా ప్రచారం చేస్తున్న కోనా ధని కుమార్

మధిర, ప్రజాజ్యోతి మధిర మున్సిపాలిటీ ఎన్నికల్లో 15. వార్డులో కాంగ్రేస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నకిరికంటి రాజేశ్వరి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఇంటింటి ప్రచారంలో భాగంగా 15 వార్డ్ నందు మాజీ కౌన్సిలర్ కోనా ధని కుమార్ ఓటరు మహాశయులకు చేతి గుర్తు పై తమ అమూల్యమైన ఓటు వేసి అభ్యర్థి నకిరికంటి రాజేశ్వరి ని అఖండ మెజారిటీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలాజీ,దనిశెట్టి సందీప్, వార్డ్ ఫేజ్ ఇంచార్జ్ నకిరికంటి గోవింద్,బూత్ ఏజెంట్ వినోద్, గౌతమ్,సాయి పాల్గొన్నారు.



# సీఎం కప్పు క్రీడల్లో సత్తా చాటిన మైనారిటీ గురుకుల కళాశాల, పాఠశాల విద్యార్థులు



మధిర, ప్రజాజ్యోతి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలు మధుర నియోజకవర్గ స్థాయిలో గురువారం స్థానిక ఇండోర్ స్టేడియంలో అటహాసంగా ప్రారంభమయ్యాయి ఈ క్రీడల్లో మైనారిటీ కళాశాల మరియు పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి క్రీడలకు సుమారు 8 మంది విద్యార్థులు ఎంపికైనారని మైనారిటీ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ షమీమ్ఒక ప్రకటన లో తెలియజేశారు. విద్యార్థులను అత్యంత ప్రతిభవంతులుగా తీర్చి దిద్దిన పీడి కే సైదులు పి ఈ టి అనురాధను ప్రత్యేకంగా ఆమె అభినందించారు.

# మడుపల్లి 7వ వార్డులో దూసుకు పోతున్న టిడిపి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శీలం నర్సిరెడ్డి



మధిర, ప్రజాజ్యోతి మున్సిపాలిటీ పరిధిలో మడుపల్లి 7వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శీలం నర్సిరెడ్డి మధిర నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు వివరిస్తూ మధిర మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రజలందరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో 7వ వార్డు ఇన్చార్జిలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.